**DEPARTMENT OF PREVENTION OF COMMUNICATION DISORDERS (POCD)**

# ALL INDIA INSTITUTE OF SPEECH & HEARING

**Manasagangothri, Mysore -570 006**




## మాట మరియు భాష వైకల్యాలను అరికట్టుటకు మిమ్మల్ని పరీక్షించుకోండి!!!

- ధ్వని వైకల్యాలు (సమస్యలు)
- మాటల తడబడి (లేదా) నత్తిగా మాట్లాడుట
- చదువుటలో/ వ్రాయుటలో సమస్యలు
- ఉచ్ఛారణ వైకల్యాలు (సమస్యలు)
- నరాల బలహీనతవల్ల కలిగే సమస్యలు
- ఇతరేతర మాట మరియు భాష సమస్యలు

సంభాషణ దోషాలను నివారించు విభాగము

## అఖిల భారత వాక్ మరియు శ్రవణ సంస్థ

మానసగంగోత్రి, మైసూరు - 570006

దూరవాణి సంఖ్య : 0821-2514449 / 2515410 / 2515805 / 2514313 / 2515218 / 2515618

## ధ్వని వైకల్యాలు (సమస్యలు)

- మాట్లాడుతున్నప్పుడు కాని (లేదా) మ్రింగుతున్నప్పుడు కాని గొంతులో నొప్పిగా ఉంటుందా?



- శ్వాస తీసుకుంటున్నప్పుడు కష్టంగా ఉంటుందా?



- మీ ధ్వని కఠోరముగా ఉంటుందా?




- మీరు మాట్లాడినప్పుడు ముక్కుతో మాట్లాడినట్లు ఉంటుందా?




- మీకు అరిచే అలవాటు (లేదా) పెద్దగా మాట్లాడే అలవాటు ఉందా?



- మీ వయస్సు వారితో పోలిస్తే, మీ ధ్వని వారితో సమానంగా లేదా ?

## మాటల తడబడి (లేదా) నత్తిగా మాట్లాడుట

- మీరు మాట్లాడేటప్పుడు, ఆపి ఆపి మాట్లాడుట, పట్టి పట్టి మట్లాడుట, అక్షరాలను/పదాలను సాగదీయుట మరియు పదే పదే చెప్పుట, వంటివి తరచూ జరుగుతూ ఉంటాయా?




- మీ మాట తీరు అతి వేగముగా / అతి నెమ్మదిగా ఉంటుందా ?




- మీరు ఉన్నతాధికారులతో, అపరిచితులతో లేక సభావేదికలపై మాట్లాడుతున్నప్పుడు కంగారు వల్ల తడబడతూ ఉంటారా?




## చదువుటలో/ వ్రాయుటలో సమస్యలు

- మీ భాషలోని పదాలను/అక్షరాలను చదివేటప్పుడు కాని/ వ్రాసేటప్పుడు కాని ఇబ్బందులను ఎదుర్కొంటారా ?



- మీరు విధ్యార్ధి అయితే, బోర్డు మీద వ్రాసి ఉన్నది, చూసి వ్రాయుటకు కష్టపడతారా ?



- మీరు చదివేటప్పుడు మధ్య మధ్యలో వాఖ్యాలను వదిలేస్తుంటారా ?
- మీకు పెళ్ళిళ్ళు మరియు మార్కెట్ వంటి సందడి స్థలాల్లో, ఇతరుల మాటలను అర్ధం చేసుకొనుటకు కష్టంగా ఉంటుందా?
- మీరు కుడి, ఎడమ దిక్కులను గుర్తించుటలో తికమక పడుతూంటారా?



మీరు చదివేది మీకు అర్ధం చేసుకొనుటకు కష్టంగా ఉంటుందా?

# ఉచ్ఛారణ వైకల్యాలు (సమస్యలు)

➢ మీకు గ్రహణం మొర్రి (cleft lip/cleft palate) ఉందా?



➢ మీరు మాట్లాడే భాషలోని అక్షరాలను ఉచ్ఛరించుటకు కష్టపడతారా ?

➢ మీకు వత్తు అక్షరాలు ఉన్న పదాలను (క్లిష్టమైన పదాలను) ఉచ్ఛరించుటకు కష్టంగా ఉంటుందా?
ఉదా: సంస్కృతం, స్కూలు, ఆటోరిక్షా, క్షమించు, మొదలైనవి..




➢ మీరు మాట్లాడేటప్పుడు ధ్వని ముక్కునుండి వెలువడుతున్నట్టుగా (వస్తున్నట్టుగా) అనిపిస్తుందా ?

# నరాల బలహీనతవల్ల కలిగే సమస్యలు

➢ మీ నోటిలోని కండరాలు బలహీనముగా ఉన్నాయా ?



➢ మీ కాళ్ళూ, చేతులూ, మరియు కళ్ళకదలికలో ఏమైనా బలహీనత ఉందా ?

➢ మీకు పెన్ను పట్టుకోవడానికి కానీ, బంతి పట్టుకోవడానికి కానీ, పరిగెత్తడానికి కానీ, నడవడానికి కానీ సమస్య ఉందా?




➢ మీ శిశువు తరచూ చొంగ కారుస్తాడా?



# ఇతరేతర మాట మరియు భాష సమస్యలు

➢ మీ శిశువు మాటా మరియు భాష, వయస్సుకు తగినట్లుగా లేదా?



➢ మీ శిశువు గట్టిగా మాట్లాడినప్పుడు మాత్రమే వినగలడా?



➢ మీ శిశువు యొక్క బుద్ధి కుశలత మరియు జ్ఞాపకశక్తి తన తోటి వయస్సువారితో పోల్చినప్పుడు తక్కువగా ఉన్నదా ?

➢ మీ శిశువు తన పనులను తానే సరిగా చేసుకోలేకపోతున్నాడా?

➢ మీ శిశువు ఎదుటివారు మాట్లాడినది అర్థం చేసుకోగలిగినా, తాను సరిగ్గా మాట్లాడలేకపోతున్నాడా ?

➢ మీ శిశువు తోటి పిల్లలతో కలవడం లేదా ?



పైన ఉన్న ఏదైనా ప్రశ్నకు మీ జవాబు "అవును" అయితే, మాట మరియు భాషా నిపుణులను కలవండి

సంభాషణ దోషాలను నివారించు విభాగము
అఖిల భారత వాక్ మరియు శ్రవణ సంస్థ
మానసగంగోత్రి, మైసూరు – 570006.
Fax : 0821-2510515
E-mail : aiish_dir@yahoo.com
Website : www.aiishmysore.com